

## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

4

# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం । 24 । అక్టోబరు । 2025 పేజీలు 5



# 31 లోగా మార్కెట్ 100 % జరగాలి

- జీపీలు , వార్డులలో అధికారులు ఫీల్డ్ విసిట్ చేయాలి
- వార్డులవారీగా ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి సమావేశాలు
- పనులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు : జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్.

2

# ఆర్టీసీ బస్సులో పోచారం, కాసుల ప్రయాణం

2



# ధాన్యం కొనుగోలు లక్ష్యం

3

## 1. 50 లక్షల మెట్రిక్ టన్నులు



# 31 లోగా మార్కౌట్ వందశాతం జరగాలి

**– జీపీలు , వార్డులలో అధికారులు ఫీల్డ్ విసిట్ చేయాలి:**

**– వార్డుల వారిగా ఇందిరమ్మ కమిటి సభ్యులతో కలిసి సమావేశాలు**

**– పనుల లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు : జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్.**

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 23. (ప్రజాజ్యోతి)
గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల తీరు పై తన ఛాంబర్ లో సంబంధిత అధికారులు పిడి హౌసింగ్, మెప్మా, మున్సిపల్ కమిషనర్, డి ఈ , ఏఈ లతో సమీక్ష సమావేశం నిర్వహించి గడువులోగా మార్కవుట్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం జిల్లాలో సమగ్రంగా నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇళ్లు నిర్మించుకునేల వారికి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన మార్కౌట్ (హౌస్ సైట్ మార్కింగ్) పనులు వంద శాతం పూర్తి చేయాలని, ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు కట్టివ్వాలనే లక్ష్యంతో అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ప్రతి అర్హత గల కుటుంబం త్వరితగతిన తమ ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించేందుకు అవసరమైన స్థల మార్కింగ్ పనులు తక్షణమే పూర్తి చేయాలని సూచించారు.ఎంపిడిఓ లు, ఎంపీ ఓలు తమ తమ మండలాల్లో పర్యవేక్షిస్తూ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి ని ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని అన్నారు.ఇంజనీరింగ్ అధికారులు, గృహనిర్మాణ శాఖ,మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మార్కౌట్ పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం వహించిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.అదేవిధంగా, మార్కౌట్ పూర్తి చేసిన గ్రామాల వివరాలు ప్రతిరోజూ అప్‌డేట్ చేయాలని, వంద శాతం లక్ష్యాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా ప్రత్యేక మానిటరింగ్ బృందాలు చర్యలు తీసుకోవాలని సూచించారు.పేదలకు సొంత గృహం కల స్వప్నం సాకారం అవుతుందని ఈ సందర్భంగా తెలిపారు.లబ్దిదారులు ఇళ్ల నిర్మించుకునే సమయంలో ఇబ్బందులు తలెత్తితే నిర్మాణానికి అవసరమైన నిధులను మహిళా సంఘాల (స్వయం సహాయక సంఘాలు) ద్వారా లోన్ రూపంలో లబ్ధిదారులకు అందించాలని, లబ్ధిదారులు ఇళ్లు సమయానికి పూర్తి చేసుకునే అవకాశం లభిస్తుందని, మహిళా సంఘాల ద్వారా ఆర్థిక సాయం అందించడం వల్ల గ్రామీణ మహిళల ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందన్నారు .జీపీ, వార్డుల వారీగా సమావేశాలు నిర్వహించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులలో పురోగతిని తీసుకురావాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సమావేశం లో పిడి హౌసింగ్ విజయపాల్ రెడ్డి, పిడి మెప్మ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్



రాజేందర్ రెడ్డి, డి ఈ, ఏ ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సైన్స్ మ్యూజియం ఏర్పాటు

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 23. (ప్రజాజ్యోతి)
గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ ( కాస్) ఆధ్వర్యంలో గల ఓల్డ్ ఇంజనీర్ కాలేజ్ లో సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేయడానికి నిర్ణయించినందున ఇంజనీరింగ్ కాలేజ్ సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించి,, అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, త్రాగునీరు, టాయిలెట్స్, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పిచ్చిమొక్కలు పూర్తిగా తొలగించాలని, అవసరమైన చోట ఫ్లోరింగ్ చేయించాలని, గదులు శుభ్రతతో పాటు, మరమ్మత్తులు చేయించి అన్ని మౌళిక వసతులు ఏర్పాటు చేసి సైన్స్ మ్యూజియం విజయవంతం చేయాలని సంబంధిత అధికారులు మున్సిపల్ , పంచాయితి , ప్రిన్సిపల్ ను ఆదేశించారు జిల్లాలో సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన%శ% పెంపొందించడంతోపాటు శాస్త్రీయ వైఖరులు అభివృద్ధి చెందుతాయని విద్యార్థులు,యువత ప్రజలకు విజ్ఞానశాస్త్రం పట్ల ఆసక్తి పెంపొందించడం, కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడం, శాస్త్రీయ దృక్పథాన్ని అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాం రెడ్డి , డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రభాకర్ , పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మున్సిపల్ అధికారులు స్థానిక మండల రెవెన్యూ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఎల్లారెడ్డి, అక్టోబర్– 23 (ప్రజా జ్యోతి)
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పట్టణంలోని వివిధ పాఠశాలలో, కళాశాలలో డ్రాక్స్, ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ షార్ట్ ఫిల్మ్ కు సంబంధించి, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ అన్నారు. మార్క ద్రవ్యాలు వ్యక్తిగత జీవితాన్ని కుటుంబాన్ని భవిష్యత్ నాశనం చేస్తాయని, విద్యార్థులు యువత మారకద్రవ్యాలలో చిక్కుకోకుండా జాగ్రత్త పడాలని సూచించారు. విద్యార్థులకు మూడు అంశాలపై మూడు భాషల్లో తెలుగు,ఇంగ్లీష్, ఉర్దూ, వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ పోటీలో ఉత్తమంగా కనబరిచిన విద్యార్థులకు ఎంపిక చేసి మొదటి, రెండవ, మూడవ, బహుమతులను జిల్లా పోలీసు ఉన్నతాధికారుల చేతుల మీదుగా అందజేయనున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వివిధ పాఠశాలల, కళాశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ కి పరామర్శ

రెంజల్, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి ) :
రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ ఇతర అనారోగ్యానికి ఆస్పత్రిలో చికిత్స పొందారు. విషయం తెలుసుకున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సాటాపూర్ గ్రామంలో గల తన స్వగృహంలో ఆయనను పరామర్శించారు. ఆరోగ్యం పరంగా వివరాలను అడిగి తెలుసుకొని మనో ధైర్యాన్ని నింపారు. కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్బుయిన్ హందన్, మాజీ సర్పంచ్ జావిదోద్దిన్, మండల నాయకులు నాగభూషన్ రెడ్డి, సురేందర్ గౌడ్, ధనుంజయ్, నితిన్, మహేష్ గౌడ్, రాజు, ఉబెద్, వేణు, రవి, కార్తీక్, కిరణ్, శ్రీకాంత్, అబ్జాల్, తదితరులు పాల్గొన్నారు

## గోరక్షకులపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలి

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 23. (ప్రజాజ్యోతి)
బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్ర రాజధానిలో గోరక్షకులపై దాడి చేసిన నిధితులను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలనీ డిమాండ్ చేస్తూ బీజేపీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని పోచారంలోహోగోవులను తరలిస్తున్న ఎంఐఎం నాయకులను అడ్డుకున్నందుకు సోను సింగ్ (ప్రశాంత్) పై తుపాకీతో కాల్పులు జరపడం జరిగిందనీ, ఈ కాల్పులలో తీవ్రంగా గాయపడ్డ సోను (ప్రశాంత్) ప్రస్తుతం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారనీ అన్నారు.
ఇలాంటి మతవాద దాడులు రాష్ట్రంలో చట్టవ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని నిరూపిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండీ తెలంగాణ రాష్ట్రంలో ఎం.ఐ.ఎం మతోన్మాద మూకల స్వైర విహారం విపరీతంగా పెరిగిపోయిందనీ, ఎం.ఐ.ఎం నాయకుల రాక్షసత్వానికి బీ.ఆర్.ఎస్ పార్టీ మౌనంగా ఉండి మద్దతు తెలిపితే, కాంగ్రెస్ పార్టీ వెన్నుతట్టి ప్రోత్సహిస్తుందనీ అన్నారు. అమాయక ప్రజలపై, అధికార యంత్రంగం పై, చివరికి రక్షణ కల్పించే పోలీసుల గుండెల్లో ఎం.ఐ.ఎం గూండాలు కోరలు దింపుతున్నా.. చోద్యం చూస్తున్న కాంగ్రెస్ పార్టీ చేతకానితనాన్ని ఎండగడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు నేతృత్వంలో కాంగ్రెస్ – ఎంఐఎం రజాకార్ పాలనకు వ్యతిరేకంగా నిరసన చేపడితే, గోరక్షకులపై తుపాకీలతో దాడిచేసిన ఎం.ఐ.ఎం నాయకులను, పోలీసులపై దాడి చేసిన ఎం.ఐ.ఎం కార్యకర్తలను అరెస్టు చేసే దమ్ములేని కాంగ్రెస్ ప్రభుత్వం నిరసన చేపట్టిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ని, బిజెపి నాయకులను అక్రమంగా అరెస్టు చేయటం సిగ్గు చేటు అని అన్నారు. ప్రభుత్వం వెంటనే దోషులను అరెస్ట్ చేసి, కఠిన శిక్ష విధించాలని బీజేపీహడిమాండ్ చేస్తుందని, హిందువుల భద్రతకు హామీ ఇవ్వలేని పక్షంలో, ఆ ప్రభుత్వం అధికారంలో కొనసాగే నైతిక హక్కును కోల్పోతుందనీ అన్నారు.




## షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి)
బాన్సువాడ పట్టణ కేంద్రంలోని పోచారం నివాసంలో జరిగిన కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ మరియు గ్రామీణ మండలం, బీర్కూర్ మండలం, నసురుల్లాబాద్ మండల కేంద్రంలో నస్రుల్లాబాద్, వర్ని మండలాల మరియు మోస్ర మండల కేంద్రంలో మోస్ర మండల కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ 155 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాన్సువాడ, నసురుల్లాబాద్,బీర్కూర్, వర్ని, మోస్ర మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు
బాన్సువాడ పట్టణంలోని 16 మంది లబ్ధిదారులకు రూ. /-16,01,856
బాన్సువాడ గ్రామీణ మండలం 33 మంది లబ్ధిదారులకు రూ. /-33,03,828/
బీర్కూర్ మండలం 26 మంది లబ్ధిదారులకు రూ. 26,03,016/-
నసురుల్లబాద్ మండలం 26 మంది లబ్ధిదారులకు రూ.26,03,016/-
వర్ని మండలం 40 మంది లబ్ధిదారులకు రూ.40,04,640 /-
మోస్ర మండలం 14 మంది లబ్ధిదారులకు రూ. 14,01,624/-
మొత్తం 155 లబ్ధిదారులకు రూ.1,55,17,980/-పంపిణీ చేసినట్లు తెలిపారు.




## ఆర్టీసీ బస్సులో పోచారం, కాసుల ప్రయాణం

బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి)
నసురుల్లాబాద్ మండలం దుర్కి శివారులోని ఎస్ ఆర్ ఎన్ కె కళాశాల నుండి గురుకుల వసతి గృహ విద్యార్థినుల విద్యాభ్యాసం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్ టీ సి బస్సులో విద్యార్థినులతో కలిసి ప్రయాణం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు .. ఈ నెల 14 తేదీ ఉదయం బాన్సువాడ పట్టణం నుండి తిమ్మాపూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి అభివృద్ధి పనుల నిమిత్తం వెళుతుండగా మార్గ మధ్యంలో బాన్సువాడ – నిజామాబాద్ ప్రధాన రహదారి దుర్కి శివారులో గల ఏస్ ఆర్ ఎన్ కే కళాశాల వద్ద రహదారిపై బాన్సువాడ వైపు వెళ్లవలసిన బస్సు కొరకు నిలబడి ఉన్న విద్యార్థినులను గమనించి తక్షణమే బాన్సువాడ డిపో మేనేజర్ శ్రీ రవి కుమార్ తో ఫోన్ లో మాట్లాడి ఉదయం తిరిగి సాయంత్రం బస్సు సర్వీసులను ఏర్పాటు చేయాలని ఆదేశించించారుఈరోజు ఆకస్మికంగా బస్సు సర్వీసులను తనిఖీ చేసి విద్యార్థినిలతో పాటు బాన్సువాడ జూనియర్ కళాశాల వరకు బస్సులో ప్రయాణించి విద్యార్థినిలతో కాసేపు ముచ్చటించారుతాము ఎటువంటి ప్రయాణ ఇబ్బందులు పడకుండా కాలేజీ వరకు వెళ్తున్నామని, తమ సమస్యపై స్పందించి తమ ప్రయాణ ఇబ్బందులను దూరంచేసిన పోచారం కు విద్యార్థినిలు ప్రత్యేక ధన్యవాదాలు అంటూ కాలేజీకి వెళ్తున్న విద్యార్థినులను చూసి పోచారం చాలా సంతోషించారు.

## మాధవపల్లిలో గాలికుంటు టీకాలు

గాంధారి, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని మాధవపల్లిలో గురువారం రోజు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశువైద్య శాఖ సిబ్బంది పశువులకు చికిత్సలు అందించి, అవసరమైన మందులను రైతులకు పంపిణీ చేశారు. వాతావరణ మార్పుల కారణంగా పశువులు వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ గంగాధర్, గోపాల మిత్రులు రాములు, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పరికరం అందజేత

గాంధారి, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి)
గ్రామీణ, గిరిజన ప్రాంతాల క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసి రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించేలా నిరంతర శిక్షణా శిబిరాలను నిర్వహిస్తున్న బామన్ నాయక్ స్పోర్ట్స్ ఫౌండేషన్‌కు ఆధునిక వాలీబాల్ అటాకింగ్ యంత్రంను ఎన్నారై గోర్స్ ఫౌండేషన్ యూఎస్ఏ అందజేసింది. ఈ పరికరం ద్వారా వాలీబాల్ క్రీడల్లో మెళుకువలు నేర్చుకోవడంలో విద్యార్థులకు ఎంతో ఉపయోగం ఉంటుందని ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెట్ సంగంను పైలట్ పాఠశాలగా గుర్తించి అక్కడే ప్రత్యేక క్రీడా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మారుమూల ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తోందని, ఈ క్రమంలో యూఎస్ఏలోని బంజారా జాతికి చెందిన ఎన్నారైలు స్పందించి □30,000 ఆర్థిక సహాయం అందించారని ఆయన తెలిపారు.



## దీపావళి శుభాకాంక్షలు

గాంధారి, అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి)
దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే గారి వ్యక్తిగత కార్యదర్శి బి.ఎన్. ఖాత్గావ్‌కర్, ఆల్ ఇండియా మరాఠా సేవా సంఘం అధ్యక్షుడు కామాజీ పవార్ గురువారం గాంధారిని సందర్శించారు. వారు గాంధారి మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు హారాలే తానాజీ రావును మర్యాదపూర్వకంగా కలసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. తానాజీ రావుతో స్నేహపూర్వకంగా మాట్లాడి, ఆయన సామాజిక సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ సందర్భంగా తానాజీ రావు మాట్లాడుతూ ు "ఇలాంటి సందర్శనలు రెండు రాష్ట్రాల ప్రజల మధ్య బంధాలను మరింత బలపరుస్తాయి" అన్నారు. ఖాత్గావ్‌కర్ మాట్లాడుతూ ు "తానాజీ రావు ప్రజలతో మమేకమై చేసే సేవ ఆదర్శనీయమని" అన్నారు. ఈ కార్యక్రమంలో రెహమాన్, మంగళ్ దేశాయ్, నీల్‌కంఠ్ రావు, సంజయ్ జాదవ్, బాలాజీ, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



## పంట నష్టపరిహారానికి మోక్షం ఎన్నడో

భిక్కనూరు అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు గోత్రాల శివశంకర్ మాట్లాడుతూ... ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా అంతంపల్లి, జంగంపల్లి గ్రామాలలో జరిగిన పంట నష్టాన్ని అంచనా వేయడం కొరకు జిల్లా ఇన్చార్జ్ సీతక్క మరియు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ మరియు కేంద్ర బృందం పర్యటించినప్పటికీ, కూడా రైతులకు ఎలాంటి పంట నష్టపరిహారం ఇప్పటికీ అందలేదు ఇకనైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి పంట నష్టపరిహారాన్ని రైతులకు అందివ్వాలని ఆయన డిమాండ్ చేశాడు. అదేవిధంగా రైతులు పండించిన ధాన్యాన్ని దళారుల చేతికి అందకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకొని సన్నా చిన్న కారు రైతులు లబ్ది పొందాలని సూచించాడు.

## ధాన్యం కొనుగోలు లక్ష్యం

# లక్షా 50 వేల మెట్రిక్ టన్నులు

### జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్



నాగిరెడ్డిపేట్,అక్టోబర్23(ప్రజాజ్యోతి):
జిల్లాలో ఐకేపీ ద్వారా ఖరీఫ్ సీజన్ లో 1 లక్ష 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడమే లక్ష్యంగా ఉందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్ అన్నారు. గురువారం నాగిరెడ్డిపేట్ మండలంలోని గోపాల్ పెట్ లో ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ఐకేపీ ద్వారా 194 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇందులో సన్నరకం వడ్ల కోసం 23 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. వీటి ద్వారా 1 లక్ష 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడమే లక్ష్యంగా ఉందని, ఇప్పటివరకు 18 కేంద్రాలల్లో ధాన్యం తూకం వేసి, 76 మంది రైతులనుంచి 8వేల 39 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామని, ట్యాబ్ ఎంట్రీ పూర్తిచేసి 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేస్తామని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోళ్లపై మహిళా సంఘాల సభ్యులకు శిక్షణ ఇచ్చామని కొనుగోలు కమిటీలను కూడా ఏర్పాటు చేశామన్నారు. గతంలో కంటే ఎక్కువగా కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం కేటాయించిదని, ఎలాంటి సమస్యలు లేకుండా కొనుగోలు కేంద్రాలను నిర్వహించి రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి అన్నారు. అనంతరం మండల సమాఖ్య ద్వారా ఏర్పాటు చేయబోయే పెట్రోల్ బాంక్ స్థలాన్ని పరిశీలించారు. అలాగే మునగసాగు చేసే రైతులను గుర్తించాలని వీవోఏలకు సూచించారు.

### మహిళా సంఘాలకు యూనిఫామ్

మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం యూనిఫామ్ చీరలను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. దీనికోసం జిల్లాలో బీర్కూర్, బిక్కనూర్, తాడ్వాయి, నాగిరెడ్డిపేట్ మాచారెడ్డి, బిచ్కుంద మండలాల్లో గోదాంలను ఏర్పాటు చేసామని జిల్లాకు 2 లక్షల 3 వేల 689 చీరలకుగాను 1లక్ష 25 వేల 575 చీరలు వచ్చాయని మిగతా 78వేల 114 చీరలు రాగానే ప్రభుత్వ ఆదేశానుసారం వాటిని పంపిణి చేస్తామని ఆయన అన్నారు. ఉల్లాస్ పథకంలో భాగంగా 40 వేల మంది మహిళలను నమోదు చేశామని వీరికి మహిళా సంఘాల వారినుంచి ఒక సిఆర్పీని ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆయన వెంట డీపీఎం సాయిలు, మహిళా అధ్యక్షురాలు బెస్త శాంత, ఏపీఎం రాంనారాయణ గౌడ్ ఉన్నారు.

## మద్యానికి బానిసైన యువకుడి ఆత్మహత్య

నాగిరెడ్డిపేట్,అక్టోబర్23(ప్రజాజ్యోతి):
మద్యానికి బానిసై యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని తాండూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం తాండూర్ గ్రామానికి చెందిన డాకమొల్ల సంగయ్య కు ఇద్దరు కుమారులు నాగరాజు, కుమార్ కాగా చిన్న కుమారుడు కుమార్(18) మధ్యానికి బానిసై తరుచూ కుటుంభసభ్యులతో గొడవపడేవాడని, కాగా వారం రోజుల క్రితం మృతుడు కుమార్ తాటికల్లు తాగి ఇంటికి వచ్చి తండ్రి సంగయ్యతో రాత్రి 11గంటల సమయంలో గొడవ పడగా చుట్టు పక్కల వారు మృతుడు కుమార్ ను మందలించారు. మరుసటి రోజు 500 రూపాయలు తీసుకోని హైదరాబాద్ పనికి వెళ్తున్న అని చెప్పి 18వతేదిన ఇంటికి తిరిగి వచ్చాడు. బుధవారం రోజున మృతుడు తండ్రి సంగయ్య పనికి వెళ్లగా తల్లి పెద్దకుమారుడి వద్దకు హైదరాబాద్ వెళ్ళింది. దింతో ఇంట్లో ఎవరులేని సమయంలో సాయంత్రం డిష్ వైరుకు ఉరిసుకొని కుమార్ ఆత్మహత్య చేసుకున్నాడని కుమారుడి మృతిపై ఎలాంటి అనుమానం లేదని తండ్రి సంగయ్య పిర్యాదులో పేర్కొన్నారు. తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## మద్యం సేవించి వాహనాలు నడుపొద్దు

ఎల్లారెడ్డి, అక్టోబర్– 23(ప్రజా జ్యోతి)
మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ అన్నారు.
ఈ సందర్భంగా ఎస్సై మహేష్ మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న చలాన్లు చెల్లించిన వాహనదారుల నుండి మొత్తం రూ. 20వేలు వసూలు చేసినట్లు తెలిపారు. ప్రతి రెండు చక్రాల వాహనదారు తమ వాహనానికి సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సి, ఇన్సూరెన్స్ వంటి పత్రాలను తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాలని సూచించారు. హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కేవలం ఒకరి ప్రాణమే కాదు, ఒక కుటుంబం జీవితమంతా దెబ్బతింటుందని హెచ్చరించారు.
ఒక ప్రాణం విలువ అంటే ఒక కుటుంబం విలువే అని ఎస్.ఐ. మహేష్ గుర్తుచేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అందరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, పెండింగ్ చలాన్లు వెంటనే చెల్లించి పోలీసులకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. మహేష్ తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## నాయకత్వం దిశగా గోత్రాల

భిక్కనూరు అక్టోబర్ 23(ప్రజాజ్యోతి)
భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన గోత్రాల శివశంకర్ ఎంబిసి రాష్ట్ర కన్వీనర్ గా, ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ లీడర్ గా, తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి జిల్లాఅధ్యక్షుడిగా కొనసాగుతూ.. 23 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతాను కోసం అహర్నిశలు శ్రమించిన బిసి అత్యల్ప సంఖ్యా వర్గానికి చెందిన గోత్రాల శివశంకర్ పదవులతో సంబంధం లేకుండా సామాజిక కార్యక్రమాలతో ముందుండి ప్రజా సమస్యల పట్ల పోరాడుతూ, ప్రజలకు సేవనందించాడు. అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఇకనైనా ఆత్మ పరిశీలన చేసుకొని, డిసిసి పదవి ఇచ్చి పార్టీ గౌరవాన్ని కాపాడుకోవాలని కోరాడు.

## తెలంగాణ ఎస్సీ గురుకులాల అధికారి పూర్ణచందర్రావును కలిసిన కాదెపురం

బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి)
తెలంగాణ ఎస్సీ గురుకులాల జోనల్ అధికారి పూర్ణ చందర్ రావు ని తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులతో మర్యాద పూర్వకంగా కలిసిన టీ జీ పీ ఏ ఉమ్మడి జిల్లా మీడియా ప్రతినిధి కాదేపురం గంగారం. ఈ సందర్భంగా కాదాపూర్ గంగారం మాట్లాడుతూ ఎస్సీ గురుకులాల లో కొన్ని సమస్యలు ఉన్నందున వాటిపై దృష్టి సారించాలని ఆయన జోనల్ అధికారిని కోరారు.





## తాండూర్ సొసైటీలో  నలుగురు డైరెక్టర్లపై వేటు

నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 23(ప్రజాజ్యోతి):
తాండూర్ కిచ్చన్నపేట్  సొసైటీలో నలుగురు డైరెక్టర్లపై జిల్లా సహకార అధికారి రాంమోహన్  డైరెక్టర్లపై వేటువేసినట్లు సొసైటీ సీఈఓ మురళి తెలిపారు.ఈ సొసైటీలో అధ్యక్షుడుతో పాటు 12మంది డైరెక్టర్లు ఉంటారని .కాగా సొసైటీ పదవీకాలం గత ఫిబ్రవరి 14వ తేదీన పూర్తికావడంతో ప్రభుత్వం ఆరునెలలు గడువు పొడిగించిగా పాలనా పూర్తికావడంతో,మరోసారి ఆగష్టు 14 వ తేదీన మరోసారి  ఆరునెలలు గడువు పొడిగించిగా పాలకవర్గ సభ్యులకు సొసైటీలో ఎలాంటి అప్పులు ఉండకూడదనే నిబంధన ఉంది.అయితే తాండూర్ సొసైటీలో 12 మంది డైరెక్టర్ల లో నలుగురు డైరెక్టర్లు సొసైటీ నుంచి తీసుకున్న రుణాలు చెల్లించపోవడంతో వారి డైరెక్టర్ పదవిని రద్దు చేస్తూ జిల్లా సహకార అధికారి ఆదేశాలు జారీ చేసినట్లు సీఈఓ తెలిపారు.డైరెక్టర్లు గా  పదవి కోల్పోయిన వారిలో ఉపాధ్యక్షుడు మిద్దె బాబురావు,డైరెక్టర్లు వేముల సంగయ్య,సిద్దిరాంరెడ్డి,భూమా స్వరూప ఉన్నారు.కాగా వీరిలో సిద్దిరాంరెడ్డి తాను తీసుకున్న రుణాన్ని సొసైటీకి చెల్లించారని సీఈవో తెలిపారు.

## నేడు వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

కమ్మర్ పల్లి అక్టోబర్ 23,ప్రజా జ్యోతి.
ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే వరి కొనుగోలు కేంద్రాలను  శుక్రవారం రోజున ప్రారంభించడం జరుగుతుందని ఐకేపీ ఏపీఎం కిరణ్ కుమార్ తెలి పారు. కమ్మర్ పల్లి మండలం లోని మొదట కొత్త చెరువు తాండా కోనాపుర్ , ఇనాయతు నగర్, కోన సంద్రం, బషీరాబాద్ లలో ప్రారంభిస్తూ నట్లు తెలిపారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

మాక్లూర్ అక్టోబర్ 23( ప్రజా జ్యోతి )
మండలంలోని గొట్టుముక్కల గ్రామంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆర్.వినయ్ కృష్ణారెడ్డి గురువారం సందర్శించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యం నిల్వలను పరిశీలించి, రికార్డులలో పొందుపర్చిన వివరాలను తనిఖీ చేశారు. నిర్దేశించిన విధంగా వివరాలు లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, సంబంధిత అధికారులపై ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం సేకరణ ప్రక్రియ సాఫీగా, పారదర్శకంగా కొనసాగేందుకు వీలుగా అవలంభించాల్సిన పద్ధతుల గురించి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఎందుకు పాటించడం లేదని నిలదీశారు. వర్షాలు కురిస్తే ధాన్యం తడిచిపోకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యానికి తావిస్తే చర్యలు తప్పవని అన్నారు. రైతుల నుండి ధాన్యం సేకరించిన వెంటనే మిల్లులకు తరలించి, ట్రక్ షీట్లు తెప్పించుకోవాలని, వేగంగా ట్యాబ్ ఎంట్రీలు జరిపించాలని ఆదేశించారు.

## ఉపాధ్యాయులకు సన్మానం



కమ్మర్ పల్లి అక్టోబర్ 23,ప్రజా జ్యోతి.
లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కమ్మర్ పల్లి మండలకేంద్రంలోని జిల్లా పరిషత్తు పాఠశాల లో గురువారం రోజున ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక చేసి వివిధ కేటాగిరిగా  17 మంది ఉపాధ్యాయులను శాలువాతో  సత్కరించి సన్మానం చేసినట్లు క్లబ్ అధ్యక్షులు లుక్కా గంగాధర్.



# ఇందిరమ్మ ఇళ్లు వేగిరం

ఆర్మూర్, అక్టోబర్ 23(ప్రజాజ్యోతి)
ఆర్మూర్, డికంపల్లి గ్రామంలో గురువారం నాడు ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి పర్యటించారు.గ్రామంలో నెలకొన్న సమస్యలను అధికారులకు, ప్రజలకు అడిగి తెలుసుకున్నారు ఇందిరమ్మ ఇండ్లు కట్టడాలు వేగవంతం చేయాలి అని కొందరు ఎందుకు కట్టుకోవడం లేదు అని వారిని ఒప్పించి కట్టుకునేలా చర్యలు తీసుకోవాలని  ప్రభుత్వం 5లక్షల రూపాయలు ఇస్తుంది అని కొంత మేర డబ్బులు వేసుకొని కట్టుకుంటే ఇళ్లు పూర్తి అవుతుంది అని డికంపల్లి నుండి ఆంధ్రానగర్ కు రోడ్డు మంజూరు అయింది అని అన్నారు గ్రామ విడిసి సభ్యులు ఎమ్మెల్యే ను సన్మానించి వినతిపత్రం అందజేశారు వెల్మల్ డికంపల్లి రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది అని రోడ్డు వేయాలని కోరారు అతి త్వరలో రోడ్డుకు నిధులు మంజూరు చేయిస్తాను అని ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి,అన్నారు. అలాగే మాక్లూర్ మండల కేంద్రంలో 46మందికి కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపిడివో గంగాధర్, ఆలూరు బిజెపి మండల అధ్యక్షుడు శ్రీకాంత్,మాక్లూర్ బీజేపీ అధ్యక్షురాలు మమత  పోషెట్టి,భారత్,నాగన్న, సురేష్ ,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎంతో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి,




ఆర్మూర్,అక్టోబర్ 23(ప్రజాజ్యోతి)
ఆర్మూర్,మాజీ శాసనసభ్యులు నిజామాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఆశన్న గారి జీవన్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు,ను జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్, గెలుపు లక్ష్యంగాపార్టీ అధినేత కేసీఆర్, అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి,ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సహా పార్టీ సీనియర్ నేతలు,జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల, క్లస్టర్ల ఇంచార్జులు మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు,మాజీ చైర్మన్లు,పార్టీ సీనియర్ నేతలు, ముఖ్య నేతలు,స్థానిక కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,తదితర పార్టీ కీలక నేతలు హాజరయ్యారు.

## 138 కేసులు 14 లక్షలు స్వాధీనం

### పోలీస్ కమిషనర్  సాయి చైతన్య వెల్లడి



నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 23 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ జిల్లాలో దీపావళి సందర్భంగా 19-10- 2025 ఆదివారం నుండి 22- 10 -2025 బుధవారం ఉదయం 10 గంటల వరకు పేకారుతున్న వారిపై కేసులు నమోదు చేశామని సిపి సాయి చైతన్య తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో డివిజన్ ల వారిగా నిజామాబాద్ డివిజన్ లో 42 పేకాట స్థావరాలపై పట్టుబడిన 120 మంది 5 లక్షల 13,402 రూపాయలు. ఆర్మూర్ డివిజన్లో 44 పేకాట స్థావరాలపై 232 మంది 5,51,785 రూపాయలు. బోధన్ డివిజన్లో 52 పేకాట స్థావరాలపై ఒక 10087 మంది 3లక్షల 50 వేల 730 రూపాయలు. మూడు డివిజనల్ లో 138 కేసులు పేకాట ఆడుకు పట్టుబడిన వ్యక్తులు 59 మంది. మూడు డివిజన్లో 14లక్షల15,917 రూపాయలు పట్టుబడ్డాయని సిపి పి సాయి చైతన్య తెలిపారు. దీపావళి పండగ సందర్భంగా పేకాట స్థావరాలపై పేకాట నియంత్రించడానికి ప్రత్యేకంగా ప్రత్యేక టీం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఒక ప్రకటన ద్వారా సిపి తెలిపారు.

4

## పోషకాహారం తీసుకోవాలి

నిజాంబాద్ గుండారం, అక్టోబర్ 23:
తల్లి బిడ్డకు సరైన పోషణతో ఆహారం అందిస్తే ఆరోగ్యంగా ఉంటారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డిఅన్నారు. గురువారం గుండారం గ్రామంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లి ఆరోగ్యంగా ఉంటే కుటుంబం, సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన ఆహారం అందించడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నర్సరీ తరగతులను ప్రారంభించబోతోందని, నర్సరీ నుండి నాలుగవ తరగతి వరకు ప్రాథమిక పాఠశాలలతో అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు.తరువాత పోషకాహార పదార్థాలు తయారు చేసిన అంగన్వాడి టీచర్లకు బహుమతులు ప్రధానం చేశారు. గర్భిణీల శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొని పండ్లు, దుస్తులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్ , ఐసీడీఎస్ పీడీ రసూల్ బీ, ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, సొసైటీ చైర్మన్లు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.ల

## నివాళులు అర్పించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 23 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ డిచ్‌పల్లి మండలం ధర్మారం (బి) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిచ్చేశ్వరరావు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి గురువారం ఆయన నివాసానికి వెళ్లి పిచ్చేశ్వరరావు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి పిచ్చేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.  అనంతరం ఎమ్మెల్యే అంత్యక్రియల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మాండవ వెంకటేశ్వరరావు, మాజీ ఐసీడీఎస్ చైర్మన్ తారాచంద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాగా రెడ్డి, వాసు బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇరువర్గాల మధ్య ఘర్షణ

ఇందల్వాయి, అక్టోబర్ 23,( ప్రజా జ్యోతి న్యూస్ ): మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో రెవెన్యూ కు సంబంధించిన భూమి విషయంలో ముస్లింలకు గ్రామ ప్రజల మధ్య ఘర్షణ నెలకొంది. విషయం తెలుసుకున్న ఎస్ఐ సందీప్ అక్కడికి చేరుకొని ఇరు వర్గాలను శాంతింప చేయాలని చూసినప్పటికీ ఘర్షణ వివాద స్పదంగా మారింది. ఎస్సై దురుసుగా ప్రవర్తించడంతో మరింత ఇరు వర్గాలు ఎస్.ఐ సందీప్ పైకి ఘర్షణ ను దిగారు. ఇరువర్గాల మధ్య శాంతింప చేయాలిసింది పోయి ఘర్షణ కు దరి దారితీసారని ప్రజలు వాగ్వాదానికి దిగారు. బాధ్యతగల స్థాయిలో ఉండి ప్రజలపై దురుసుగా ప్రవర్తించడం సరికాదని అన్నారు. వారి మధ్య గొడవ సద్దుమార్గ పోయేసరికి పెద్ద ఎత్తున వివాదాస్పద భూమి వద్ద ఘర్షణ నెలకొంది. అనంతరం అక్కడికి డిచ్పల్లి సిఐ వినోద్ కుమార్ చేరుకొని ఇరు వర్గాల మధ్య గొడవను శాంతింప చేశారు. అనంతరం వివాదాస్పద భూమిని తాహసిల్దార్ వెంకట్రావు చేరుకొని స్థలాన్ని పరిశీలించారు. వారికి ఏ అధికారి కూడా పర్మిషన్ ఇవ్వలేదని ఆయన సూచించారు. రెవెన్యూ కు సంబంధించిన భూమిని వారెట్లా చదును చేశారని కండించారు. తమ పర్మిషన్ లేనిది ఎవరు కూడా భూమిని చదును చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. అనంతరం ఇరువర్గాలను తాహసిల్దార్ కార్యాలయానికి పిలిపించుకొని భూ వివాద సమస్యను పరిష్కరించి ఇరు వర్గాలను మెప్పించి శాంతింప చేశారు. ఈ కార్యక్రమంలో వి డి సి అధ్యక్షులు ఖాజాపూర్ మహేందర్, సింగిల్ విండో చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్, వాచర్ మల్లయ్య, మాజీ ఎంపీటీసీ సుధాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, మాజీ సర్పంచ్ నర్సింలు, జితేందర్,మాణిక్యం, పిప్పరి హన్మంత్, నీజామోద్దీన్, రియాజ్, విక్రమ్, తాజోద్దీన్,తదితరులు పాల్గొన్నారు.



## వ్యాసరచన పోటీలు

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 23 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్. ఆదేశాల మెరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవములలో భాగంగా (పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా ) నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ డివిజన్ పరిధిలలోని ఆసక్తి గల 6వ తరగతి నుండి డిగ్రీ లోపు గల విధ్యార్థిని / విధ్యార్థులు కు పోలీస్ అమరవీరుల దినోత్సవము సందర్బంగా " వ్యాస రచన పోటీలు" తెలుగు ఉర్దూ, ఇంగ్లీషులో భాషలలో ఉదయం నుండి సాయంత్రం 5 గంటలవరకు డ్రగ్స్ నిర్వహణ నివారణలో పోలీసుల పాత్ర విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు అనే అంశంపై నిర్వహించచడం జరిగింది.

## యువతలో క్రీడాస్ఫూర్తి.. పోటీల ప్రధాన లక్ష్యం




నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 23 (ప్రజా జ్యోతి)
సిరికొండ మండల కేంద్రంలోని పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం లో భాగంగా ధర్పల్లి సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రతిభ హై స్కూల్ లో నిర్వహించిన వాలీబాల్ క్రీడా పోటీలు గురువారంతో విజయవంతంగా ముగిశాయి. ఈ క్రీడలలో కొండాపూర్ జట్టు ప్రథమ స్థానంలో నిలువగా, ధర్పల్లి ఎస్బిఐ తండా జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. హెూనాజ్పేట్ జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. విజేతలకు బహుమతులను ధర్పల్లి సీఐ బి. బిక్షపతి, సిరికొండ ఎస్సై జె. రామకృష్ణ, ధర్పల్లి ఎస్సై ఎం. కళ్యాణి చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ టోర్నమెంట్ లో బెస్ట్ ప్లేయర్ గా కొండాపూర్ జట్టులో నుండి నరేష్ ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సీఐ బిక్షపతి మాట్లాడుతూ...యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే ఈ పోటీల ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమానికి పోలీస్ సిబ్బంది, స్థానిక క్రీడాభిమానులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. చివరగా పోటీలు విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అందరికీ సీఐ బిక్షపతి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రతిభ హై స్కూల్ కరస్పాండెంట్ సుంకం హరీష్, ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్ పీటీలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆడపడుచులకు అండగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్

మాక్లూర్ అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి )
పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఉన్నదని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు సంబంధించి 46 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఈ డబ్బులను వృథా చేయకుండా అవసరానికి వినియోగించుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శేఖర్, ఎంపీడీవో బ్రహ్మానందం, ఆర్ఐ షఫీ, బిజెపి మండల అధ్యక్షురాలు మాదరి మమతా రాజేశ్వర్, పాల్గొన్నారు.